# హెచ్‌ఎంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎం.ఎల్.సి అభ్యర్థి డా. కొలిపాక వెంకట స్వామి

5




కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

ఆదివారం 29 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే...

దాసు సురేశ్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉద్యమాలకు, పోరాటాలకు, ప్రజా విప్లవాలకు నిలయమైన ఖమ్మం జిల్లా కేంద్రంగా బీసీల రాజ్యాధికార ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఉద్ఘాటించారు.. శనివారం ఖమ్మంలోని ఫూలే అంబెడ్కర్ అధ్యయన వేదికలో జిల్లా ఇంచార్జి గండి వీరేందర్ నేతృత్వంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ ముఖ్య సమావేశానికి అనేకమంది బీసీ ప్రముఖులు హాజరయ్యి రాజ్యాధికార నినాదాలు చేశారు..స్థానిక బీసీ నాయకులతో కలిసి ప్రముఖ బీసీ నాయకులు వీజీఆర్ నారగోనితో కలిసి ఫూలే అంబెడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు సమర్పించారు.. తదనంతరం సమావేశాన్ని ఉద్దేశించి దాసు సురేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమేనన్నారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మిగతా 2లో..

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు





**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరై ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆధునిక భారత నిర్మాత మన్మోహన్ సింగ్ గురువారం మృతి చెందగా, ఆయన అంత్యక్రియలు ఢిల్లీ నిగాంబోధ్ ఘాట్ వద్ద జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావుతో ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావులు హాజరై దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



- తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్
- డి కొత్తగూడెంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఐటిడిఏ పిఓ రాహుల్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

4

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన వైద్యారోగ్యశాఖ సంచాలకులు

5



# తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే...

(మొదటిపేజీ తరువాయి..)

1969లోనే పునాది వేసిన ఖమ్మం జిల్లా కేంద్రంగా బీసీల రాజ్యాధికార ఉద్యమ నిర్మాణాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. రాష్ట్రంలో దేశంలో అగ్రకులాలు బీసీల వ్యాపార , రాజకీయ అవకాశాలను హరిస్తున్నాయని ఆరోపించారు .. ఊరికి ఒకరు కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని., ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుమతిగా అందిస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపునిచ్చారు..రాజ్యాధికారం కోసం బీసీలు చేస్తున్నది ధర్మ పోరాటమని పేర్కొన్నారు. బీసీల ఓట్లను బయటకు పోకుండా కట్టడిచేసేలా వ్యూహాలను రచిస్తామన్నారు. ఖమ్మం రాజకీయాల్లో సామాజిక న్యాయం కొరవడిందని మండిపడ్డాడు. ఖమ్మం లో 28 లక్షల జనాభా ఉండగా అందులో 80% బడుగు బలహీన వర్గాలు గిరిజన తెగలు ఉండగా అధికారంలో ఇప్పటికి 80% అగ్రవర్ణాలే ఉన్నాయన్నారు.50 శాతం బీసీ జనాభా పైబడిన ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బిసి ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం కనిపించకుండా పోయిందని మండి పడ్డారు. ఆత్మగౌరవం కోసమే బీసీలు రాజ్యాధికార బాట పట్టారన్నారు..సామాజిక బాధ్యతను సినీ ఇండస్ట్రీకి సూచించిన ముఖ్యమంత్రి బీసీలకు రాజకీయ,సామాజిక న్యాయాన్ని నిర్వర్తించాలన్నారు .కనుక అన్ని మండలాల్లో, నియోజవర్గాల్లో త్వరలోనే పూర్తిస్థాయి కమిటీల నిర్మాణం గావిస్తూ .స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజ్యాధికారం కోసం త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపడతామన్నారు.. సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ వీజీఆర్ నారగోని మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు,బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందన్నారు..



అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని వెల్లడించారు.అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించుకుంటూనే బీసీ ఎస్సీ,ఎస్టీల, గిరిజన వాటాను కూడా అనుభవిస్తామనడం ఏ మేరకు సమంజసం అన్నారు.. ఇకపై అగ్రవర్ణాల వాటా అగ్రవర్ణాలు., అట్టడుగు వర్గాల వాటా అట్టడుగు వర్గాలు అనుభవించేలా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారు.. రాష్ట్ర మహిళా నాయకురాలు కొండా పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో %జీఓ% రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు.. బీసీలు సమర్థమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ పార్లమెంటులలో ఈ వర్గాలు లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర సెక్రటరీ ముంజాల రాజేందర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ,బొమ్మగాని ధర్మభిక్షంల అడుగుజాడల్లో ఖమ్మంలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తామన్నారు.. యువత,మహిళలు రాజకీయాల్లోకి రానంతవరకు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు.. ఈ పరిస్థితులను అధిగమించేలా ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను, మహిళలను ప్రోత్సహిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని పోటీకి దింపనున్నామన్నారు. ప్రముఖ న్యాయవాది విజయశాంతి మాట్లాడుతూ 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయన్నారు.

8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం కేంద్ర ప్రభుత్వం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సహాదారుడు,సుంకరి శ్రీనివాస్, కత్తి విజయ్ గౌడ్,,వెంకటస్వామి, బండి నాగేశ్వరరావు గౌడ్, ఖమ్మం ఇన్చార్జి, పొదగంటి రాంబాబు చారి, జనసభ రాష్ట్ర సెక్రటరీ, జూలూరి రమేష్ గౌడ్,కొడువు గంటి శ్రీధర్, పల్లెపు సోమరాజు, పెరుగు రమణ, టీవీ రాజ్ గురు, నర్ర మల్లయ్య, కర్నె రామారావు, తామర కొండ కొమరయ్య, మహిళా నాయకురాలు అచ్చ నాగమణి, కొలిపాక నాగమణి ఖమ్మం బీసీ వాసులు అధికసంఖ్యలో పాల్గొని బీసీ సమస్యలను దయనీయ స్థితిని కళ్ళకు కట్టినట్టు చెప్పారు. బీసీ లు ఇకనైనా సంఘటితం కావాలని మన హక్కులు మనమే ముకుమ్మడిగా సాధించుకోవాలని దాసు సురేష్ గారు పిలుపు నిస్తూ,రాజ్యాధికార సమితి,క్యాలెండరు ఆవిష్కరణ చేసారు.

## మహిళలకు సాంకేతిక విద్య వృత్తి నైపుణ్యత అవసరం: డా. కె.వి కృష్ణా రావు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని సమర్థనం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ నేటితో ముగియడం తో ఈరోజు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి. కృష్ణారావు, సమర్థానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ అవసరమని ఇవి కలిగినప్పుడే మంచి సంస్థల్లో ఉద్యోగాన్ని సాధించవచ్చు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇలాంటి శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో విద్యార్థులకు సహకరించిన శిక్షణా కేంద్రం నిర్వాహకులను అధ్యాపకులను అభినందించారు . ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని భవిష్యత్తులో జరగబోవు పోటీ పరీక్షలు కంప్యూటర్ లో మాత్రమే జరుగుతాయని ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని సమర్థానం దివ్యాంగుల సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది మహిళలకు కంప్యూటర్ విద్యను అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన శిక్షణా కేంద్రం నందు విద్యార్థులు మూడు నెలల శిక్షణను పూర్తిచేసుకుని 18 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగాలను సాధించారని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమాశంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ సతీష్ , అధ్యాపకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి..

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో అర్హులైన మైనారిటీల (ముస్లిం,సిక్కులు,బౌద్ధులు, జైనులు పార్శీకులు) నుండి వివిధ రంగాలలో వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది .

**వృత్తి శిక్షణ అర్హతలు:**

క్రమ సంఖ్య జిల్లా కోర్సు పేరు కాలపరిమితి విద్యార్హత వయసు

1 ఖమ్మం హార్డ్వేర్ & నెట్వర్కింగ్ 3 నెలలు ఇంటర్ & పైన 18-35 సంవత్సరాలు

2 ఫ్రంట్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్ 3 నెలలు ఇంటర్ & పైన

వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో రూ.2.00 లక్షలలోపు మరియు గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 లక్షలలోపు ఉండి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను వి.వెంకటాయపాలెం లోని నూతన కలెక్టర్ ఆఫీసు భవన సముదాయములో రెండవ అంతస్తు %ఎ%-29 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, ఖమ్మం గారి కార్యాలయములో జనవరి 6 వ తేదీలోపు సమర్పించాలని. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్స్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో (02) కాపీలను జతపరచాలి అని జిల్లా మైనారిటీస్ సంక్షేమశాఖ అధికారి గారు తెలిపారు.

# ప్రజా ఉద్యమాలను బలపరచండి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ ప్రజా ఉద్యమాలను ప్రజలు, శ్రేయోభిలాషులు బలపరిచి అన్ని విధాలుగా పార్టీ విస్తరణకు సహకరించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు కోరారు. శనివారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా బోడెపూడి వెంకటేశ్వరరావు భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వైరా నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యలపై పోడు రైతులు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల పక్షాన సిపిఎం పోరాడిందని



చెప్పారు. భవిష్యత్తు ఉద్యమ పోరాటాలు కోసం ప్రజలు అన్ని విధాలుగా సిపిఎం పార్టీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనవరి మూడో వారంలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సమస్యలు ముఖ్యమైన వాటిపై పోరాటాల రూపకల్పన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనవరి మొదటి వారం నుంచి డివిజన్ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమ రూపకల్పన కోసం జనవరి రెండోవ తేదీన వైరా డివిజన్ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ ఏన్కూరు మండల కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, పార్టీ మండలాల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కే.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్నా పస్తులేనా..?

- **పంచాయతీ సిబ్బంది రెండవ రోజు టోకెన్ సమ్మె**

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

ముగ్గురు మంత్రులు ఉన్నా పస్తులుంటూ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయితీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం సరైనది కాదని కార్మిక సంఘాల ఎఐటియుసి,సిఐటియు, టియుసిఐ, నేతలు తోట రామాంజనేయులు, యన్. నవీన్ రెడ్డి, జి.రామయ్య, మంద వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండల కేంద్రంలో ఎం.డి.వో. కార్యాలయం ఎదుట రెండోవ రోజు పెండింగ్ వేతనాల కోసం కొనసాగుతున్న టోకెన్ సమ్మె శిభిరంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు గత అనేక నెలలుగా వేతనాలు రాకపోవడంతో




గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రెండు రోజులు సమ్మె చేయాలి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికులను విస్మరించిందని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం తెచ్చి కార్మికులను గందరగోళాని గురిచేసిందని అందుకే గత ఎన్నికల్లో పాలకులకు సరైన గుణపాఠం చెప్పారని పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పంచాయతీ సిబ్బంది విషయంలో ఉలుకుపలుకు లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంలో ఉన్న ముగ్గురు మంత్రులు పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ వేతనాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి పాత పద్దతిలో కార్మికుల పని విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజుల్లో దశలవారీగా అవసరమైతే నిరవధికంగా సమ్మెకు సిద్ధం అవడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కె. శ్రీనివాస్, జేఏసీ నాయకులు జి రామ్ దాస్, నెహ్రూ , భద్రు, సంపత్, వెంకటేష్, విజయలక్ష్మి, కృష్ణ, వీరయ్య, రవి, శ్రీను, విజయ్ రాజు, సుధాకర్, జాన్, వెంకటేశ్వర్లు, ఉపెందర్, మంగీలాల్, రాజగోపాల్, రాము, ఉపేందర్, ప్రవీణ్, ప్రభాకర్, శ్రీను, సీతారాములు, కళావతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు భారీగా తరలి వెళ్లిన మధిర డివిజన్ ఉపాధ్యాయులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

శనివారం నుండి మూడు రోజులపాటు నల్లగొండ కేంద్రంగా జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలకు జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావుల ఆధ్వర్యంలో డివిజన్ నుండి ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయం వద్ద లిసీనియర్ నాయకులు తాళ్లూరి ఆంజనేయులు, రావిరాల లక్ష్మణరావు, మీరా ఖాన్, బండారుపల్లి రాజారావు, ఎన్. జీవన్ కృష్ణ, యం. కస్తూరిబాయి గార్లు జెండా ఊపి బస్ ను ప్రారంభించారు. రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన వారిలో మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు ఈ




వీరయ్య, ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి నంద్రువెంకటేశ్వరరావు, మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారి బి. చెన్నయ్య, ప్రాంతీయ కార్యాలయం ట్రెజరర్, డి. భీమ్ శంకర రావు, గురుకుల విభాగము యొక్క రాష్ట్ర బాధ్యులు శ్యాంసన్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ మల్ల రాజు, మండల భాద్యులు ధనిశెట్టి భాస్కరరావు, జిబిఎంఎస్ రాణి, SK.లాల్ అహ్మద్, ఊట్ల కొండలరావు, యం.డి. రఫీ, కె. ఆదాము, మహేంద్ర కుమార్, కూరపాటి రమేష్, లంక నాగేశ్వరరావు, కర్నాటి కృష్ణారావు, వేల్పుల సాంబయ్య, శ్రీరాములు, బొబ్బిళ్ళ పాటి రమేష్, వేల్పుల చిన్ని, బి.శ్రీనివాసరెడ్డి, మాధవరావు, కరుణ, హేమలత, షేక్ హసీనా బేగం, విజయలక్ష్మి, మోదుగు జ్యోతి, కనపర్తి అర్జున్, ఆవుల రాంబాబు, పోతినేని రాజేష్, ఈ సుధాకర్, పఠాన్ బాజీ ఖాన్,సూరయ్య, నవీన్ కుమార్, ఎం. సంతోష్, కె. జీవన్ బాబు, కె సందీప్, నంద్రు పుల్లారావు, నరసింహారావు, శంకరయ్య, ఎం పుల్లయ్య.. ఉన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**సిపిఐ(ఎం)పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం అసెంబ్లీ పరిధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హుల అందరికీ ఇంటి స్థలాలు మరియు ఇల్లు కట్టుకోవడానికి ఒకసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఐ (ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్‌లైన్ చేయకపోవడంతో వారిని సర్వేను మినహాయింపు ఇవ్వడం సరికాదని తెలిపారు. వెంటనే కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా మరోసారి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇందిరమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. గత పది



సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకపోవడంతో నిజమైన అర్హులకు ఈ పథకం వర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే ఐదు లక్షలు కూడా విడతల వారిగా కాకుండా ఒకేసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో పలుచోట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో రాజకీయ అవకాశవాదం కొద్దిమంది చోటా నాయకులు హడావుడి చేస్తున్నారు అని, ఈ పథకం రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు శుక్రవారం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.జబ్బార్ , ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్.మీరా సాహిబ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నగర నాయకులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ ,వజినేపల్లి శ్రీనువాసురావు, నర్రా రమేష్, బేగం , అమరావతీ, జీడిగుండ్ల వెంకన్న బాబు, గాలి వెంకటాద్రి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు సంఘీభావం





**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న సర్వ శిక్ష ఉద్యోగుల ఆందోళన కార్యక్రమానికి టీజేసి తరఫున ఖమ్మం జిల్లా కన్వీనర్ వి.బాబు మద్దతు తెలియజేస్తూ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మీ యొక్క ఆందోళన సరైనది సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగించాలని వారు కోరారు . ఈ యొక్క సమస్యను ఎమ్మెల్సీ కోదండరాం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ఉద్యోగులు టీజేఎస్ నాయకులు నరసింహారావు , గణేష్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రపంచ రికార్డు సాధనలో... భక్తి గీతాలు గాయకుడు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఈనెల 29న (ఆదివారం) ఖమ్మం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో 12 గంటల పాటు నిర్విరామంగా అఖండ భజన భక్తి గీతాల గానామృత కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ అవధూతేంద్ర మణికంఠ భజన బృంద కార్యక్రమాల నిర్వాహకులు, ప్రముఖ భక్తి గీతాలు గాయకులు , నాగ సాయి తెలియజేశారు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్విరామంగా లైవ్ ఆర్కెస్ట్రా సహకారంతో భజన భక్తి గీతాలు గానం చేసే ఈ కార్యక్రమంలో తెలుగు , జీనియస్, వండర్ బుక్ రికార్డ్స్ ఇలా మూడు ఇంటర్నేషనల్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలియజేశారు, ఎంతోమంది సినీ తారలు, రాజకీయ ప్రముఖులు, ఆధ్యాత్మిక గురువులు అతిథులుగా హాజరవుతున్న ఈ కార్యక్రమానికి విశేషంగా ప్రేక్షక మహాశయులు, కళాపోషకులు, కళాభిమానులు విచ్చేసి, వీక్షించి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



దుమ్ముగూడెం కెరటం న్యూస్

దుమ్ముగూడెం గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు 2025 ఫిబ్రవరి లో తొమ్మిది రోజులపాటు జరగనుండగా ఈ జాతర మహోత్సవంలో సంబంధించిన వాల్ పోస్టర్లను ఆలయ కమిటీ దుమ్ముగూడెం గ్రామస్థులతో కలిసి దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ముందుగా ఆలయ స్టీరింగ్ కమిటీ సభ్యులు, పాలక వర్గ సభ్యులు, జాతరలో పని చేసే వివిధ తాత్కాలిక కమిటీలు, గ్రామస్తులు, సమక్షంలో దుమ్ముగూడెం మండల తహసీల్దార్ మామిడి, అశోక్ కుమార్ అమ్మవారి గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, జాతర పోస్టర్ ను అమ్మవారి పాదాల చెంతఉంచారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో అమ్మవారి 23 వ జాతర మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ జాతర మహోత్సవ ఏర్పాట్లను. పనులు, వసతులు గూర్చి అడిగి తెలుసుకున్నారు బాత్రూమ్, మంచి నీటి సదుపాయం, మొక్కలు పెంపకం, వంట షెడ్ నిర్మాణం, మొక్కులు చెల్లించు స్థలం, తలనీలాలు ఇచ్చే ప్రదేశం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు కళావేధిక, తదితర ప్రదేశాలు పరిశీలించారు, ఈ సందర్భం అయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర కార్యక్రమాలు చాలా భారీగా నిర్వహిస్తున్నారని, 9 రోజులు జరుగు జాతర లో ఏటువంటి, అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, 9 రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించుట చాలా గొప్ప విషయం అని కొనియాడారు, జాతర కి సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్టీరింగ్ కమిటీ సభ్యులు కెల్లా, వేణు గోపాల్, మొసలి, రాంబాబు, పాలక వర్గం గొర్స, అశోక్ కుమార్, తాళ్లపూడి, నాగేశ్వరరావు, మామిడి, గణేష్, కరుకు, మల్లూరు, కాంగ్రెస్ పార్టీ మీడియా %ం% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్, కనుబుద్ధి,దేవా, ప్రేమ్, హుస్సేన్ అహ్మద్, పవన్ రెడ్డి, దుర్గారావు, శివ, త్రినాధ్, వివిధ జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత




ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను శనివారం రోజున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం డిస్ట్రిక్ట్ సీఎంఓ ఆఫీసర్ రాజశేఖర్ గారు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, పులిపాటి నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మద్దతు ఇచ్చిన ఫౌండేషన్ సామాజిక బాధ్యతను మరోసారి చాటుకుంది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి పీవీ గౌతమ్
- డి కొత్తగూడెంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఐటిడిఏ పిఓ రాహుల్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



దుమ్ముగూడెం కెరటం న్యూస్

ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని దగా చేసే మధ్య దళారులను నమ్మకుండా ప్రజలు నేరుగా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం డి. కొత్తగూడెంలో అనంతపూర్ జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ భద్రాచలం ఐటిడి ఏ పిఓ రాహుల్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు చేసుకున్న గ్రామస్తులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే గ్రామస్తులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను సర్వేకు వచ్చే అధికారులకు అందించి ఏమైనా సందేహాలు ఉంటే అడిగి తెలుసుకుని తప్పులు లేకుండా దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. సంబంధిత సర్వే అధికారులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వారికి అప్పగించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించుకొని వినియోగించుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు వారి దరఖాస్తు ద్వారా వారి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతులు పూర్తిస్థాయిలో తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేసి డాక్యుమెంటేషన్ ప్రకారము యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించి ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలని, దరఖాస్తుదారులకు తప్పనిసరిగా డాక్యుమెం టేషన్ చేసిన వివరాలు వారికి తెలియజేయా లని సర్వే అధికారులకు సూచించారు. . సర్వే అధికారులు తప్పనిసరిగా అర్హులైన ప్రతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీ ఓ రామకృష్ణ, హౌసింగ్ పీడీ శంకర్, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## మారాయిగూడెం జిసిసి కేంద్రంలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ డిమాండ్



దుమ్ముగూడెం కెరటం న్యూస్

మారాయి గూడెం జిసిసి కేంద్రంలో ఉన్న రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మారాయి గూడెం జిసిసి ఆధ్వర్యంలో నడపబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద వారాలు తరబడి పడి కాపులు కాస్తూ అష్ట కష్టాలు పడుతున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారాయిగూడెం జిసిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత నెల రోజులుగా కొనుగోలు చేయక రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం 17 ఉండాలని చెప్తున్న జిసిసి అధికారులు రైతులు తమ దాన్యాన్ని కప్పుకోవడానికి నల్లబరకాలు ఇచ్చారని అవి కప్పితే ధాన్యంలో తేమ పెరుగుతుందని రైతులకు నల్ల బరకాలు కాకుండా రంగు బరకాలు ప్రభుత్వం సరఫరా చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి అధికారులకు సూచన చేశారు, మారాయి గూడెం కొనుగోలు కేంద్రం వద్ద వున్న తేమశాతం చూసే మాయిచ్చర్ మిషన్ ఒక్కోసారి 16% చూపించి ధాన్యాన్ని గోనె సంచుల్లో పోస్తే మలి రెండు రోజుల తర్వాత 20 శాతం చూపిస్తుందని ఈ మిషన్ తప్పుడు శాతాన్ని చూపడంతో రైతులు నెలలు తరబడి ధాన్యాన్ని అనుకోలేక కేంద్రం వద్దే పడుకోతున్నారని అన్నారు. రైతులు తమ దాన్యంని ఆరబెట్టడానికి ప్రైవేటు వ్యక్తుల వద్ద ఒక్కో బరకానికి రోజుకి 25 రూపాయలు పెద్ద చెల్లిస్తూన్నారని వారాలు నెలలు తరబడి బరకాల కి వందల వేల రూపాయల చెల్లిస్తే ఇంకా రైతుకి మిగిలేదేటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వమే రైతులకు బరకాలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంత్రులు జిల్లా ఉన్నతాధికారులు రైతులకు అన్ని సౌకర్యాలు చేపడుతున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ సౌకర్యాలు ఏమి అందుబాటులో ఉండటం లేదని జిల్లా కలెక్టర్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల నుండి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోంది అర్జున్, రైతులు రేసు ధర్మయ్య, సోడి వెంకటేశ్వర్లు , అపక భద్రయ్య, బాలరాజు, నరేష్, సోంది రాజు, తోడం ప్రసాద్ తోడం జోగారావు, గంగరాజు, సోయం రాంబాబు, కారం ముద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **ఎం.ఎల్.సి అభ్యర్థి డా. కొలిపాక వెంకట స్వామి**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రంగారెడ్డి జిల్లాలోని, మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు రాములు పై దాడి విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు సీరియస్ గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ సంఘ ఎం.ఎల్.సి అభ్యర్థి కొలిపాక వెంకట స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురు దెవొ మహేశ్వరా అని పూజించే గొప్ప వ్యక్తి గురువు పై కొందరు ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తుమని తుక్కుగూడ




పాఠశాలలో ఈ నెల 21వ తేదీన విద్యార్థులను లెక్కలు అడిగిన సందర్భాన సరిగా అప్పచెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టిన కారణంగా "కాలితో స్టూడెంట్ ను తన్నాడనే"దుష్ప్రచారం చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని పేర్కొన్నారు. ఈ నెల23 వతేదీ వరకు కొంత మందిని సమీకరించి, ప్రణాళిక బద్ధంగా ప్రధానోపాధ్యా యుని పై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న విద్యార్థి యొక్క కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య ఈ చర్య వల్ల రాష్ట్రం లోని ప్రతి ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం దెబ్బ తినడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్తి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు లేకుండా కొందరు బయట వ్యక్తులు పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని , కొట్టడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేకమైనది అమానవీయమైనదని ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం, కుట్రపూరితంగా ప్రణాళిక బద్ధంగా చేసిన భౌతిక, మానసిక దాడిగా పరిగణిస్తున్నామని దాడికి సూత్ర దారులైన నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేస్తామని తెలిపారు.

# వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు భృతి ఇవ్వాలి

- **ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**




**దుమ్ముగూడెం కెరటం న్యూస్**


వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లేని పార్టీ అనుబంధ ప్రగతిశీల వ్యవసాయ కారం సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతి వ్యవసాయ కార్మికుడికి సంవత్సరానికి 12,000 జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు మాత్రమే జీవన భృతి ఇస్తానని చెబుతుందని కానీ 3 ఎకరాల లోపు భూమి ఉన్న వారికి కూడా వ్యవసాయ కూలి మీదే ఆధారపడి జీవిస్తున్నారని ఆ కుటుంబాలకు కూడా 12000 రూపాయలు వర్తింపజేయాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉచితంగా జీవిత బీమా సౌకర్యం కల్పించడంతోపాటు 5000 రూపాయలు పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సున్నం వీరభద్రం రామ చిట్టి తిరుపతయ్య ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన వైద్యారోగ్యశాఖ సంచాలకులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డాక్టర్ బి.రవీంద్ర నాయక్ తెలంగాణ వైద్య ఆరోగ్య సంచాలకులు ఖమ్మం జిల్లా లో మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. మొదటిగా అర్బన్ హెల్త్ సెంటర్ అన్ని గదులను చూసి, ఫార్మసీ లో గల బిన్ కార్డ్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి మందుల వివరాలను, రోజు వారి రోగులకు ఇచ్చే మందుల వివరాలను, %వ% ఔషది ద్వారా ఇండెంట్ మరియు రోగులకు సరిపడా మందులను, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ప్రకారం బ్యాలెన్స్ చెక్ చేశారు స్టోర్ మైంటైన్ సంతృప్తి వ్యక్తం చేసి, ల్యాబ్ ను పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు అడిగి రిజిస్టర్ చెక్ చేశారు. అలాగే టీ హబ్ కు శాంపిల్ పంపిస్తున్నారా అని అడిగారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేసి, బెడ్ లను పరిశీలించి పేషెంట్ తో మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రోగ్రాం అధికారులు, అర్బన్ హెల్త్ సిబ్బంది తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ, వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు డి ఈ ఓ ల విధులు,ఏ విధమైన సేవలు అందిస్తున్నారో అడిగి అవుట్ రిచ్ సెషన్స్ నందు జరిగే సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తదనంతరం మాతా శిశు సంక్షేమంలో ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏ ఎన్ సి చెకప్, అనేమియా గుర్తింపు తగు సేవలు బర్త్ ప్లాన్ గురించి చేసిన సేవలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసే విధానం ప్రోగ్రాం అధికారి ని అడిగి అన్ని ఇండికేటర్లలో జిల్లా ను ముందుంచాలని చెప్పారు. అలాగే వ్యాధి



నిరోధక టీకాలు కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమంలో గల (9)కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిబద్ధత తో అమలు జరిపి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని చెప్పారు. సంక్రమణ వ్యాదుల పట్ల నిబద్ధత తో సేవలు అందించాలని, టీ బి ని అరికట్టడంలో సిబ్బంది నివారణ కార్యక్రమాలు జరిపి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐ ఈ సి ) ఎంతో ముఖ్యమని దీని ద్వారా ప్రజలలోకి ప్రతి కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి పీహెచ్ సీ లో బయో మెడికల్ వేస్టేజ్, శానిటేషన్ కార్యక్రమాలు అమలు చేయాలని,ఆసుపత్రి కాన్పులు పెంచాలని, ఆలోపటికి యాక్ట్ నిబంధనలు పాటించే విదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని, పేద ప్రజలకు వైద్యం అందేవిదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ప్రకారం నడపాలని చెప్పారు. ముక్యంగా ఫైర్ సేఫ్టీ విధానాలను అమర్చాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ లో ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనిని చేయటంలో అలసత్వం ప్రదర్శించారాదనీ వైద్యులు, సిబ్బంది మంచిగా పని చేసి జిల్లాకు, శాఖకు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, డాక్టర్ వెంకటరమణ, డెమో సాంబశివరెడ్డి, యూపీహెచ్ వైద్యులు డాక్టర్ చైతన్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల దీక్షకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మద్దతు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తమకు రావాల్సిన పెళ్లికి వేతనాలు చెల్లించాలంటూ కనీస వేతనం ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల పరిష్కారం కోసం దుమ్ముగూడెం మండల గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన టోకెన్ సమ్మె 48 గంటల దీక్షలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ మేరకు మూడు మండల కేంద్రం లక్ష్మీనగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించి గ్రామపంచాయతీ కార్మికులకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, వీరభద్రం లు కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా పాలన అని చెప్పుకొస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము చేసిన పనికి నెలలు తరబడి పెండింగ్ లోవున్న వేతనాలు ఇవ్వమని గ్రామపంచాయతీ కార్మికులు ధర్నాలు దీక్షలు చేసే దుస్థితికి తీసుకువచ్చిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాలలో ఉన్న చెత్తాచెదారాన్ని శు ద్ధి చేస్తూ ప్రజల అనారోగ్యానికి గురికాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని ఇంతటి శ్రమసేసే కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం, హెల్త్ కార్డులు ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలని ఉద్యోగాలకు చట్టబద్ధత కల్పించి జీవో నెంబర్ 60 అనుసరిస్తూ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ సన్యాసిరావు వెంకటేశ్వర్లు సునీత రమేషు తదితరులు పాల్గొన్నారు.